క్లుప్తంగా

కొనసాగుతున్న గడపగడపకు బీజేపీ



సమస్యలు తెలుసుకుంటున్న రఘునాథ్

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలో శనివారం గడపగడపకూ బీజేపీ కార్యక్రమాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని, పట్టణ అభివృద్ధిని మరిచారన్నారు. బీజేపీ పార్టీని అధికారంలోకి తీసుకొస్తే, ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు.

అవయవదానానికి అంగీకారం

నెన్నెల: మనిషి జీవితంలో మరణం అత్యంత సహజమైన అంశమని మరణంలో కూడా పది మంది జీవితాల్లో వెలుగులు నింపడం మనిషికి మాత్రమే సాధ్యమని గుర్తించి నేత్ర, అవయవదానానికి కాసిపేట మండలంలోని సోమగూడం ట్యాంకుబస్తీకి చెందిన సంకె శ్రావణిదేవి, తన కుటుంబ సభ్యులు సంకె లక్ష్మి, సంకె సుశాంతి ముందుకొచ్చారు. సంకె శ్రీనివాస్ స్మృతిలో భాగంగా ముందస్తు అవయవ, శరీర దాన ఒప్పంద పత్రాలను సోపతి వెల్ఫేర్ సొసైటీ జైపూర్ అధ్యక్షుడు భీమ్‌పుత్ర శ్రీనివాస్ జలంపల్లి ద్వారా సదాశయ ఫౌండేషన్ ద్వారా వారికి శనివారం అందించారు. కార్యక్రమంలో సీపీఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి, సర్పంచ్ శంకర్, నాయకులు రాజకుమారి, సోపతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్, సదాశయ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

పాతమంచిర్యాల: నియోజకవర్గంలో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు తనయుడు నడిపెల్లి విజిత్‌రావు చేపట్టిన ఇంటింటికీ పాదయాత్ర శనివారంతో వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఐబీలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బీఆర్‌ఎస్ నాయకుడు తూండ్ల సాగర్ యాదవ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద మజ్జిగను సైతం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, నాయకులు నడిపెల్లి విజిత్‌రావు, తోట తిరుపతి, సుధీర్, సుదమల్ల హరికృష్ణ, రవిందర్, గరిగంటి సరోజ పాల్గొన్నారు.

మినీ మహానాడు విజయవంతం చేయండి

లక్సెట్టిపేట: మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా మందమర్రిలోని శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించనున్న టీడీపీ మినీ మహానాడును విజయవంతం చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు వై.ఉమామహేశ్వర్‌రావు కోరారు. స్థానిక విలేకరులతో శనివారం మాట్లాడారు. పెద్దపెల్లి పార్లమెంట్ పరిధిలో నిర్వహించే ఈ మినీ మహానాడుకు పార్టీ శ్రేణులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. టీడీపీ పట్టణ ఇన్‌చార్జి వాసాల సంపత్, ఎండీ.షరీఫ, గిర్నాల శ్రీనివాస్, అనంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

పాతమంచిర్యాల: మంచిర్యాల భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రానికి చెందిన సిరిపురం వెంకన్న అనే మేస్త్రీ మృతి చెందగా, అతడి కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయాన్ని శనివారం అందించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దబ్బెటి శ్రీనివాస్, కార్యదర్శి మక్కా మురళీమోహన్, పిట్టల రాయలింగు, చంబేటి అంకమ్మ, చంద్రమౌళి, పిట్టల ఓదెలు పాల్గొన్నారు.

అన్నదానం

నెన్నెల: కన్నెపల్లి మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సత్యనారాయణ పాల్గొన్నారు. ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆన్‌లైన్ మోసాలపై అవగాహన



మాట్లాడుతున్న ఎస్సై రాజవర్ధన్

నెన్నెల: ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని భీమారం ఎస్సై రాజవర్ధన్ ప్రజలను కోరారు. భీమారం పోలీస్‌స్టేషన్‌లో శనివారం సైబర్ నేరాలపై మోసపోకుండా అవగాహన కల్పించారు. ఖాతాల్లో డబ్బు పోతే వెంటనే 1930కు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ విషయంలో ప్రజలను చైతన్య పరిచేందుకు గ్రామాల్లో సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

రోడ్డు మధ్యలో స్తంభం.. రాకపోకలకు ఆటంకం



నెన్నెల: అసలే ఇరుకైన రోడ్డు అందులో అడ్డంగా స్తంభం ఉండటంతో ప్రయాణికులు, వాడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని ఆవుడం గ్రామంలో అటుకుల గిర్నీకి వెళ్లే దారిలో ఉన్న స్తంభం అడ్డంకిగా మారింది. ఇటీవల ఉపాధిహామీలో కొత్తగా సిమెంట్ రోడ్డు వేశారు. రోడ్డుకు అనుగుణంగా స్తంభాన్ని పక్కన ఏర్పాటు చేయాల్సి ఉన్నా, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పట్టించుకోకుండా స్తంభాన్ని మధ్యలోనే వదిలి, రోడ్డు వేశారు. రోడ్డును సైతం మొత్తం వేయకుండా చివరలో నిలిపివేశారు. దీంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రమాదం జరగకముందే స్తంభాన్ని తొలగించి కష్టాలు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

మధుర ఫలాలు కరువాయే..!



తునికిపండ్లు అమ్ముతున్న మహిళలు

వేమనపల్లి: గిరిజనులకు ఉపాధి ఇస్తూ ప్రజలకు కమ్మటి రుచిని అందించే మధురఫలాలు అడవిలో కరువయ్యాయి. ఏటా మార్చి, ఏప్రిల్, మే నెలల్లో అడవిలో లభ్యమయ్యే తునికిపండ్లు, మొర్రి పండ్లు, పాల పండ్ల చెట్లకు ఈ ఏడాది కాపు రాలేదు. పూత పట్టలేదు. ఉదయమే లేచి రాజారాం, బొమ్మెన, కొత్త కాలనీ, ముల్కలపేట, ఎస్టీ కాలనీ గిరిజనులు అడవికి వెళ్లి పండ్లను సేకరించి గ్రామాలకు తీసుకొచ్చేవారు. గ్రామాల్లో తిరిగి అమ్ముకోగా వచ్చే కొద్దిపాటి డబ్బులతో పొట్టపోసుకునేవారు. ఈ ఏట ఫలాలు లేకపోవడంతో అడవికి వెళ్లడం లేదు. రెట్టింపు ధర వెచ్చించి కొనుగోలు చేయాలన్నా, అటవీ ఫలాలు గ్రామీణులకు కరువయ్యాయి.

ఇరుకు వంతెనతో ఇక్కట్లు



జన్నారం: దండేపల్లి మండలంలోని లింగాపూర్–మాకులపేట మధ్య వాగుపై గల వంతెన ఇరుకుగా ఉండటంతో వాహనాదారులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో కొన్ని వాగులపై ఉన్న ఇరుకు వంతెనలు తొలగించి, వాటి స్థానంలో కొత్త వంతెనలు నిర్మించారు. కానీ లింగాపూర్–మాకులపేట మధ్య వాగుపై గల ఇరుకు వంతెనను అలాగే ఉంచారు. అధికారులు స్పందించి, ఇరుకు వంతెనను తొలగించి, కొత్త వంతెన నిర్మించాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

నిర్మించిన ఆరు నెలలకే ధ్వంసం



నెన్నెల: భీమారం మండలంలోని నర్సింగాపూర్ నుంచి ఆవిడం వరకు ప్రధాన రహదారిలో చేపట్టిన బీటీ రోడ్డు పనులు నాణ్యత లేకపోవడంతో రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. నిర్మించిన ఆరు నెలలకే గుంతలు పడడంతో ప్రభుత్వ నిధులు వృథా అవుతున్నాయని వాపోతున్నారు. రెండేళ్ల క్రితం చేపట్టిన పనులు నెమ్మదిగా చేస్తుండంతో పాటు నాసిరకంగా చేస్తున్నట్లు, ఇష్టానుసారంగా పనులు చేస్తున్నట్లు వాహనదారులు ఆరోపిస్తున్నారు.

పనులు పూర్తి.. ప్రారంభమెప్పుడో..!



వేమనపల్లి: భీమిని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది ఉండేందుకు ఆరు నెలల క్రితం భవన నిర్మాణ పనులు పూర్తి అయినప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే సిబ్బంది పట్టణాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో సమయానికి పీహెచ్‌సీకి రాకపోవడంతో ప్రమాదాల బారిన పడిన రోగులు ఆస్పత్రికి వస్తే సిబ్బంది లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా వైద్య సిబ్బంది ఉండే భవనాలను ప్రారంభించి వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

మందమర్రిలో సెంట్రల్ లైటింగ్...



లక్సెట్టిపేట: మందమర్రి పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలోని కోల్‌బెల్ట్ రహదారిపై సీఈఆర్ క్లబ్ నుంచి పోస్టాఫీస్ వరకు డీఎంఎఫ్‌టీ నిధులతో డివైడర్ ఏర్పాటు చేసి మధ్యలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. ట్రయల్‌రన్ పూర్తై నెల రోజులు గడుస్తున్నా, ఇంతవరకూ ప్రారంభానికి నోచుకోలేదు. సింగరేణి ఒక వైపు ఏర్పాటు చేసిన విద్యుత్ పోల్స్‌కి ఏర్పాటు చేసిన లైటింగ్ మాత్రమే రాత్రి సమయంలో వెలుతురునిస్తుంది. మరో వైపు వెళ్లే వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందిగా ఉంటుందని, చీకటి ఇబ్బందిని తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఇళ్ల పట్టాలతో యాజమాన్యపు హక్కు



మహిళకు ఇంటి పట్టాను అందిస్తున్న ఎమ్మెల్యే

నెన్నెల: ఇళ్ల పట్టాలతో బెల్లంపల్లి పుర ప్రజలకు యాజమాన్యపు హక్కును కల్పించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 1, 14 వార్డుల లబ్ధిదారులకు శనివారం ఇళ్లపట్టాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి నుంచి పట్టాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించి సముచిత నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. జీవో నెంబర్ 76జారీ చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వం ఉత్వర్తులు జారీ చేసి వేలాది ప్రజల చిరకాలవాంఛ తీర్చారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు రుణపడి ఉండాలని, ప్రభుత్వానికి తగిన సమయంలో మద్దతు తెలుపాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, మున్సిపల్ కౌన్సిలర్లు సూరం సంగీత, బొడ్డు నారాయణ, బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి రేవెల్లి విజయ్, ఇతర నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశాను.. ఆదరించండి

- ఎమ్మెల్యే దివాకర్‌రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

లక్సెట్టిపేట: నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై మంచిర్యాల నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేశాను. మళ్లీ వచ్చే ఎన్నికల్లోను బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి ఆదరించాలని ఎమ్మెల్యే దివాకర్‌రావు అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తన తనయుడు విజిత్‌రావు వందరోజులు పాదయాత్ర పూర్తి చేసిన సందర్భంగా దండేపల్లిలో శనివారం ఏర్పాటు చేసిన అభినందన సభకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తన తనయుడు నియోజకవర్గంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి, నేను చేసిన అభివృద్ధిని వివరించడంతోపాటు, బీఆర్ఎస్ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేశారన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, పేదింటి యువతుల వివాహాలకు కల్యాణలక్ష్మి, అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో వైద్యం చేసుకున్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వ సాయం అందించామని, వ్యవసాయానికి సాగునీరందించడం కోసం గూడెం ఎత్తిపోతల పథకాన్ని కూడా తన హయాంలోనే నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీఎమ్మెఎస్ చైర్మన్ లింగన్న, ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, రైతుసమితి జిల్లా కన్వీనర్ గురువయ్య, పీఏసీఎస్ చైర్మన్ లింగన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, వెంకటేష్, వివిధ గ్రామాల బీఆర్ఎస్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు దండేపల్లి, లక్సెట్టిపేట, హాజీపూర్ మంచిర్యాల మండలాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పాతమంచిర్యాల: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను, సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా నడిపెల్లి విజిత్‌రావు చేపట్టిన గడపగడపకూ బీఆర్ఎస్ పాదయాత్ర 100వ రోజుకు చేరింది. నస్పూర్ నుంచి మంచిర్యాల మీదుగా హాజీపూర్, లక్సెట్టిపేట, దండేపల్లి వరకు శనివారం పాదయాత్రను భారీ ఎత్తున చేపట్టింది. ఈ పాదయాత్ర హాజీపూర్ మండలానికి చేరగా పార్టీ శ్రేణులు బాణాసంచా కాలుస్తూ పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. పాదయాత్రలో ఎంపీపీ మందపల్లి స్వర్ణలత, వైస్ ఎంపీపీ బేతు రమాదేవి, మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మొగిళి శ్రీనివాస్, జీవన్‌రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



దండేపల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

బెల్లంపల్లి/లక్సెట్టిపేట/చెన్నూర్/జన్నారం/మందమర్రిరూరల్/నెన్నెల/మంచిర్యాలటౌన్/భీమారం/కాసిపేట/దండేపల్లి/తాండూర్: కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. ర్యాలీలు నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బాణాసంచా కాల్చారు. ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించి విజయోత్సవాలను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. పలుచోట్ల కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

అటెన్షన్ ప్లీజ్..

నిరుపయోగంగా చేతిపంపు



తాండూర్: చెన్నూర్‌రూరల్ మండలంలోని కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఎదుట విద్యార్థులు, ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చేతిపంపు పని చేయకుండా నిరుపయోగంగా మారింది. సంబంధిత అధికారులు పట్టించుకొని చేతిపంపునకు మరమ్మతు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

సంబంధిత అధికారి: సరిత,
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

కాసిపేట గనిపై ఆరోగ్యంపై అవగాహన



కార్మికులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

తాండూర్: మందమర్రి ఏరియా కాసిపేట గనిపై సింగరేణి యాజమాన్యం ఉద్యోగులకు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శనివారం గని మేనేజర్ అల్లావుద్దీన్ వివరించారు. ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, టీబీజీకేఎస్ ఫిట్ సెక్రెటరీలు మినుగు లక్ష్మీనారాయణ, ఫిట్ ఇంజనీర్ బాబు, డెప్యూటీ మేనేజర్ నిఖిల్ అయ్యర్, వెంకటేష్, సంక్షేమాధికారి జిషాన్, నాయకులు బన్న లక్ష్మణ్‌దాస్, శ్రీనివాస్, రాజేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న రక్షణాధికారికి సన్మానం



వీరయ్యను సన్మానిస్తున్న పీఓ పురుషోత్తంరెడ్డి

పాతమంచిర్యాల: శ్రీరాంపూర్ ఓసీపీ రక్షణాధికారిగా పనిచేసి జీవీఆర్ ఓసీపీకి కాలరీ మేనేజర్‌గా పదోన్నతిపై వెళ్తున్న మందల వీరయ్యను శనివారం గనిపై ఘనంగా సన్మానించారు. ప్రాజెక్టు అధికారి పురుషోత్తంరెడ్డి ఈ సందర్భంగా వీరయ్యను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గని మేనేజర్ సుధీర్ జక్కుల వార్, గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు డీ.అన్నయ్య, మంద మల్లారెడ్డి, ప్రాజెక్టు ఇంజనీర్ చంద్రశేఖర్, ఫిట్ సెక్రెటరీ కందుల శంకరయ్య, రక్షణాధికారి సంపత్, సంక్షేమ అధికారి శంకర్, అధికారుల సంఘం ప్రతినిధి శ్యాంసుందర్‌లు పాల్గొన్నారు.

ఆర్కే 5 మేనేజర్‌కు ఏఐటీయూసీ సన్మానం



అబ్దుల్‌ఖాధీర్‌ను సన్మానిస్తున్న ఏఐటీయూసీ నేతలు

పాతమంచిర్యాల: డీజీఎంగా పదోన్నతి పొందిన అబ్దుల్‌ఖాధీర్‌ను శనివారం మేనేజర్ కార్యాలయంలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య ఆధ్వర్యంలో ఏఐటీయూసీ నేతలు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఆ యూనియన్ ఏరియా సెక్రెటరీ ప్రసాద్‌రెడ్డి, అసిస్టెంట్ సెక్రెటరీ నర్సింగరావు, నాయకులు రంగిశెట్టి శ్రీనివాస్, ఇలవేణి సారయ్య, కుక్కల కిష్టయ్య, సంజీవరెడ్డి, రెడపాక లక్ష్మణ్, విశ్వనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఏరియా వర్క్‌షాప్ ఫిట్ కమిటీ ఎన్నిక

పాతమంచిర్యాల: సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్(1630/1982) శ్రీరాంపూర్ ఏరియా వర్క్‌షాప్‌కు నూతన ఫిట్ కమిటీని ఎన్నుకున్నారు. వర్క్‌షాప్ వద్ద జరిగిన కమిటీ సమావేశంలో నూతన ఫిట్ సెక్రెటరీగా కొట్టె సూర్యం, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీగా ఆజ్మీరా రాజేశ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా తాండ్ర ఆనంద్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు నెలబోయిన కుమార్, కార్యదర్శి సుదిరం రాజేంద్రప్రసాద్, కంబాలనాగయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చెన్నూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బొగ్గుబాయి వార్తలు

జీఎం కార్యాలయం ఎదుట హెచ్ఎమ్మెస్ ధర్నా

పాతమంచిర్యాల: శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం వద్ద హెచ్ఎమ్మెస్ బ్రాంచీ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు జీవన్‌జోయల్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్ల విషయమై లైజన్ అధికారిని పర్సనల్ డిపార్టుమెంట్ డీజీఎం బెదిరింపులకు గురి చేయడం సరికాదన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విషయమై తాము మాట్లాడటానికి డీజీఎం వద్దకు వెళ్లే అప్పుడు కూడా వ్యంగంగా మాట్లాడారని తెలిపారు. ఇలా దురుసుగా మాట్లాడటం సదరు అధికారికి సరికాదన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ యూనియన్ బ్రాంచీ కార్యదర్శి తిప్పారపు సారయ్య, నాయకులు పల్లె క్రాంతికుమార్, దుర్గం లక్ష్మణ్, కే.శ్రీనివాస్, సురేశ్, అగ్గు శ్రీకాంత్, రంజిత్ పాల్గొన్నారు.

సీహెచ్‌పీ ఫిట్ కమిటీ ఎన్నిక

పాతమంచిర్యాల: సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (140/2018) శ్రీరాంపూర్ సీహెచ్‌పీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. శనివారం సీహెచ్‌పీ వద్ద జరిగిన సమావేశంలో ఫిట్ సెక్రెటరీగా గునిగంటి అశోక్, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీగా కలమడుగుల లక్ష్మయ్య, ట్రెజరర్‌గా ఆవునూరి శ్రీనివాస్, షిఫ్ట్ ఇన్‌చార్జిలుగా కాయిత నాగరాజు, దరావత్ అశోక్, అడ్వైజర్‌గా సప్పిడి వెంకటీ, కొరిమి సదిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఏరియా కన్వీనర్‌గా ప్రవీణ్‌కుమార్, కో కన్వీనర్ రెడపాక లక్ష్మణ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వేల్పుల ప్రవీణ్, నాయకులు నక్క సుమన్, శంకరయ్య, అందె వెంకటేశ్, సుందిళ్ల నరేశ్‌లు పాల్గొన్నారు.

'ప్రభుత్వం పట్టించుకోవడం లేదు'

తాండూర్: భారత కమ్యూనిస్టు మార్కిస్ట్ సీపీఎం ఆధ్వర్యంలో మండలంలోని బావురావుపేట గ్రామ శివారులో ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని గత 14 రోజులుగా పోరాటం చేస్తున్నా.. అధికారులు, ప్రభుత్వం స్పందించడం లేదని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ అన్నారు. శనివారం ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలతో కలిసి బావురావుపేట గ్రామ శివారులో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ స్థలంలో పేదలకు ఇళ్లు కట్టించిచాలన్నారు. సమావేశంలో కోటపల్లి మండల కార్యదర్శి రాజశేఖర్, చెన్నూర్ మండల కార్యదర్శి వర్మ, సంతోశ్, స్వామి పాల్గొన్నారు.

'జేపీఎస్ సోనీది ప్రభుత్వ హత్యే'

పాతమంచిర్యాల: ప్రభుత్వ వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న మహిళా పంచాయతీ కార్యదర్శి బైరీ సోనిది ప్రభుత్వ హత్యేనని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఎం.వీ గుణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో సోని ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. సోని కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి కాదాసి రవీందర్, జోనల్ మహిళా కన్వీనర్ మద్దెల భవాని, జిల్లా కన్వీనర్ వినోద, మాంతయ్య, జాగిరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

'జేపీఎస్ సోని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి'

సంక్షిప్త వార్తలు

తాండూర్: జూనియర్ పంచాయతీ కార్యదర్శి భైరి సోని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని శనివారం కాంగ్రెస్ కాసిపేట మండలాధ్యక్షుడు, పెద్దనపల్లి సర్పంచ్ వేముల కృష్ణ డిమాండ్ చేశారు. సోని కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు జేపీఎస్‌ల సమస్యలు పరిష్కరించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

సీసీ కెమెరాలపై అవగాహన

జన్నారం: ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని, ప్రతి గ్రామంలో కెమెరాలు ఏర్పాటు చేసుకుని పోలీసులకు సహకరించాలని ఎస్సై సతీశ్ పేర్కొన్నారు. జన్నారం మండలం కవ్వాల్‌లో శనివారం గ్రామస్తుల తో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఇంటర్‌లో మంచి మార్కులు సాధించిన మెరుగు నితీశ్‌ను ఎస్సై సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, గ్రామ పెద్దలు కాలిరాం, జాన్సన్ నాయక్, నాయకులు ఫజల్‌ఖాన్, రాయలింగు, మల్లేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలి

తాండూర్: ఎరుకల కులస్థులకు సమావేశ గృహం నిర్మించేందుకు స్థలం కేటాయించాలని టీవైపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఉండ్రాల ఎల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ దుగ్యాల సంతోశ్, మహిళ అధ్యక్షురాలు దుగ్యాల సాలక్క డిమాండ్ చేశారు. చెన్నూర్‌రూరల్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో శనివారం మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా చెట్ల కింద సంఘం సమావేశం ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథుల మహేశ్, తదితరులు పాల్గొన్నారు.